


ప్రొ॥డి.ఎం. రవి ప్రసాద్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

నిజం మా నైజం

# మెరిట్

బుధవారం, 18 డిసెంబర్ 2024 | తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్ : రాజు పటేల్ పెంచాల (Sr.Journalist) MERIT BROD COSTING PVT LTD. CIN.U2219TG2017PTC120821

Hydrabad, ananthapoor, guntur, nellore, rajamandri, rajamahendravaram,Suryapet,siddipet, warangal, Karimnagar, kammam, Kurnool, Kadapa, nizamabad, vizag, Vijayawada, Tirupathi, Chennai, Bengaluru.

విలేకరులు కావలెను
MERIT BROD COSTING PVT
జిల్లాల వారీగా జిల్లా ఒక్కంటికి డిస్టిక్ డైరెక్టర్, మరియు స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గ ఇన్చార్జీలు మండలాల వారిగా మండల రిపోర్టర్లు తదితరులకు అవకాశం కలదు ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి.
9390143786




# చలి పులి పంజా!

## మరో రెండ్రోజుల పాటు శీతలగాలులు

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురు తోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలులతో ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోయాయి. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు పలుజిల్లాల్లో శీతలగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. తెలం గాణలోని ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.



**తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పడిపోతున్నాయి. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.**

**నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం**

ప్రభావంతో..ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పలు ప్రాంతాల్లో కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం రానున్న 2 రోజుల్లో మరింత బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉం టుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉదయం వేళల్లో పొగమంచు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల ఈశాన్య దిశలో చలిగాలులు గంటకు 2-6 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ గరిష్ఠ ఉష్ణోగ్రత 29.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11.9 డిగ్రీల సెల్సియస్ నమోదు అయిన ట్లు వాతావరణ అధికారులు తెలిపారు. గాలిలో తేమ 65 శాతంగా పేర్కొన్నారు.తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉం ది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 6.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయిందని వాతావరణ కేంద్రం తెలిపింది. పటాన్ చెరులో 7 డిగ్రీలు, మెదక్ లో 7.5, రాజేంద్ర నగర్ లో 8.5 కనిష్ఠ ఉష్ణోగ్రత లు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది. అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. అల్పపీడనం రానున్న రెండు రోజులలో బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముందని తెలి పింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉం దని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది.

# భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాం

## హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్య



హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ : మల్లు భట్టి విక్రమార్క తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఆయన సీఎం అవుతారని జోస్యం చెప్పారు. లగచర్ల ఘటనకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈరోజు నల్లటి దుస్తులు ధరించి, చేతులకు బేడీలు వేసుకొని అసెంబ్లీకి వచ్చారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హరీశ్‌రావు శాసనసభ ప్రాంగణంలో మాట్లాడుతూ.. గత పదేళ్లలో తమ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పు చేసినట్టు కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ ఈ ఒక్క ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. ఇలాగే చేస్తూ వెళితే ఐదేళ్లలో రూ.6.36 లక్షల కోట్ల అప్పు అవుతుందన్నారు.

# కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ కూడా లేదు

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావడంపై మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కారు రేసింగ్ కేసులో అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్ కు బెయిల్ కూడా వచ్చే అవకాశాలు లేవని అన్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లక తప్పదని చెప్పారు. ఆయన ఏడేళ్లు జైల్లో ఉండాల్సి వస్తుందని అన్నారు. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్ కు బెయిల్ రావాలని మొక్కుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమలకు వెళ్లడానికి నల్ల దుస్తులు ధరించినట్టుందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ అరెస్ట్ అయితే ఆయనకు బెయిల్ రావాలని శబరిమలకు వెళ్లి మొక్కుతారని అన్నారు. మరోవైపు కేటీఆర్ పై విచారణకు రాష్ట్ర గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# అందుకే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు

## ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన ఆరోపణ



**రాజ్యాంగానికి విరుద్ధంగా తెలంగాణలో పాలన సాగుతోందని విమర్శ**
**లగచర్ల రైతులకు బేడీలు వేసి భూములు లాక్కున్నారని మండిపాటు**
**అల్లు అర్జున్, కౌశిక్ రెడ్డి, లగచర్ల రైతులపై కేసులు కుట్రపూరితమేనన్న ఎర్రబెల్లి**

హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 18 (మెరిట్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పే క్రమంలో పుష్ప-2 సినీ నటుడు (అల్లు అర్జున్)..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును మరిచిపోయారని, అందుకే అతనిని అరెస్ట్ చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణలో రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు.లగచర్ల రైతులకు బేడీలు వేసి భూములు లాక్కున్నారని మండిపడ్డారు. సినీ నటుడు అల్లు అర్జున్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లగచర్ల రైతులపై కుట్రపూరితంగా కేసులు పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో కల్తీ ఆహారంతో విద్యార్థులు చనిపోతున్నారని, చాలామంది అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు వాటిపై దృష్టి సారించాలన్నారు. కల్తీ ఆహారం విషయంలో కేసు పెట్టవలసి వస్తే మొదట ముఖ్యమంత్రి పైనే పెట్టాలన్నారు.

# నిరసనల మధ్యే మూడు బిల్లులకు ఆమోదం

## - అసెంబ్లీ రేపటికి వాయిదా

హైదరాబాద్, మెరిట్ న్యూస్ :



శాసనసభ మూడు ప్రభుత్వ బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, విశ్వవిద్యాలయాల చట్టసవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులకు ఆమోదం తెలిపింది. క్రీడా విశ్వవిద్యాలయ బిల్లును ముఖ్యమంత్రి తరపున దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉద్దేశాలు, లక్ష్యాలను మంత్రి వివరించారు. ఈ దశలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. పరిశ్రమల కోసం భూసేకరణ, రైతుల అక్రమ అరెస్టులపై తామిచ్చిన వాయిదా తీర్మానాన్ని చర్చకు చేపట్టాలని బీఆర్ ఎస్ పట్టుబట్టింది. ప్లకార్డులతో సభలో ఆందోళనకు దిగారు. ఇదే సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయ నందుకు తాము ఇచ్చిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసు విషయమై బీజేపీలో పట్టుబట్టింది. ఇరు పార్టీల సభ్యులు సభలో నినాదాలు చేస్తూ ఆందో ళన కొనసాగించారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్యే కాంగ్రెస్ సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ క్రీడా విశ్వ విద్యాలయం బిల్లుపై చర్చలో పాల్గొన్నారు. విపక్ష సభ్యుల ఆందోళనపై స్పందించిన శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్‌బాబు.. నిబంధనలకు విరు ద్ధంగా వ్యవహరించడం సరికాదని, పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని మండిపడ్డారు.సభా హక్కుల ఉల్లంఘన నోటీసును సభాపతి నిబంధనల మేరకు చేపడతారని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళన మధ్యే బిల్లులను ఆమోదానికి పెట్టారు.మంత్రి కొండా సురేఖ ప్రవేశపెట్టిన క్రీడా విశ్వ విద్యాలయ బిల్లుకు సభ ఆమోదం తెలి పింది. వీరనారి చాకలి ఐలమ్మ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లును సీఎం తరపున మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెట్టారు. జీఎస్టీ చట్ట సవరణ బిల్లును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య రెండు బిల్లులపై ఎలాంటి చర్చ లేకుం డానే శాసనసభ ఆమోదం తెలిపింది. పర్యాటక విధానంపై స్వల్ప చర్చ అనంతరం సభను రేపటికి శాసనసభా పతి వాయిదా వేశారు.

**బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు – మంత్రుల నిలదీత :**

లగచర్ల ఘటన, రైతుకు బేడీలు వేయడంపై రెండో రోజు బీఆర్ఎస్ సభ్యులు నిరసనలు తెలిపారు. శాసనసభకు నల్లదుస్తులు, బేడీలతో వచ్చి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన చేపట్టారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లుపై చర్చను ప్రారంభించగా.. లగచర్లపై చర్చించాలని బీఆర్ఎస్ శ్రేణులు పట్టు బట్టారు. నినాదాలతో ఉభయ సభలను హోరెత్తించారు. బీఆర్ఎస్ సభ్యుల వైఖరిని మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తీవ్రంగా ఖండించారు. బేడీల అంశంపై సీఎం వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారని సీతక్క వివరణ ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు బేడీలు వేసి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. సభలో నిబంధనలు తెచ్చిన బీఆర్ఎస్‌నే.. ఉల్లంఘిస్తే ఎట్లా అంటూ మంత్రి నిల దీశారు. రైతులపై బీఆర్ఎస్ సభ్యులు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆది శ్రీనివాస్ ఆరోపణలు చేశారు.

# కేటీఆర్, హరీశ్ రావు బేడీలు వేసుకోలేదు..

## బీఆర్ఎస్‌లో సమానత్వం లేదు

## సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

కేటీఆర్, హరీశ్ రావు తమ చేతులకు బేడీలు వేసుకోలేదని, కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మాత్రం బేడీలు వేశారని, వారి పార్టీలో కనీసం నిరసనలో కూడా సమానత్వం లేకుండా పోయిందని మంత్రి సీతక్క చురక అంటించారు. లగచర్ల ఘటనను నిరసిస్తూ ఈరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లచొక్కాలు ధరించి, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా ఎమ్మెల్యేలు బేడీలు వేసుకొని సభకు వచ్చారు. ఈ అంశంపై మంత్రి సీతక్క మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కేవలం ఎమ్మెల్యేలకు బేడీలు వేసి, తాము వేసుకోకుండా కేటీఆర్, హరీశ్ రావులు తమ దురహంకారాన్ని ప్రదర్శించారని ధ్వజమెత్తారు. ఈ ఘటనతో వారి దొరతనం బయటపడిందన్నారు. రైతులకు బేడీలు అంటూ బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారని ఆరోపించారు.